తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం

02 మార్చి 2026

పేజీలు : 8

Follow :

## అక్రమ ఇసుక రవాణా




**జగిత్యాల జనంసాక్షి జిల్లా క్రైమ్**

జగిత్యాల జిల్లాలోని కోరుట్ల రూరల్ మండలం నాగులపేట గ్రామంలో సెలవు దినాల్లో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది. సైఫాన్ కు సమీపంలో వాగులో ట్రాక్టర్లను నింపి జెసిబి ల సహాయంతో మనుషుల సహాయంతో ఇదేచ్ఛగా ఇసుక రవాణాలు కొనసాగిస్తున్నారు. పలు అభివృద్ధి పనుల పేరిట, ఇంటి నిర్మాణ పనుల పేరిట అనునిత్యం పగలు రాత్రి తేడా లేకుండా తోడేళ్ల లాగా ఇసుకను తోడేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు ఇట్టి వ్యవహారాన్ని మామూలుగా తీసుకుంటున్నారు. కంచె చేను మేస్తే కాపాడేది ఎవరు అన్నట్లుగా సంబంధిత అధికారులు మాకేం పట్టింపులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఓవర్ స్పీడ్‌తో కోరుట్ల రోడ్డుపై ద్విచక్ర వాహనంతో వస్తున్న వ్యక్తి ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన సంఘటన తెలిసిందే. అంతేకాకుండా రెవిన్యూ అధికారులు టిప్పర్ ద్వారా తరలించే ఇసుకను ఆపివేయడంతో వారిద్దరి మధ్య తగు ఏర్పడిన సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయంగా మారింది. ఇట్టి వ్యవహారంపై సంబంధిత అధికారులు గురువుగా ఉన్నప్పటికిని మరల యధావిధంగా అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల ద్వారా టిప్పర్ల ద్వారా లారీల ద్వారా రాత్రి వేళల్లో అనునిత్యం వెళ్లడం జరుగుతుంది. సైతాను ఆనుకొని ఉన్న మామిడి తోటలలో అక్రమ ఇసుక డంపులను నిలవడం రాత్రి వేళల్లో తరలించడం అధికారులు వచ్చి చూసేవరకు అట్టి ఇసుక కనబడకపోవడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. పలువురు ఇన్ ఫార్మర్ల పేరుతో కార్లలో ద్వారా బైకుల ద్వారా అక్రమ ఇసుకన తరలించే సమయంలో పలు హోటళ్లను స్థావరాలుగా ఏర్పాటు చేసుకొని చరవాణిలో ఓకే అన్న తర్వాత మాత్రమే అట్టి అక్రమ రవాణా చేసే వాహనాలు ముందుకెళ్లడం శోచనీయం. గతంలో జిల్లా మైనింగ్ అధికారులు అక్రమ ఇసుక రవాణా డంపులను భారీ ఎత్తున స్వాధీనపరుచుకోవడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయంగా ఇట్టి విషయం మారింది. పలువురు ఓ మర్రి చెట్టు కింద స్థావరాలను ఏర్పాటు చేసుకొని వచ్చే వాహనాలను గమనిస్తూ సంబంధిత అక్రమార్కులకు సమా చారాన్ని చేరవేస్తున్నారు. అంతేగాకుండా వాగు లోనే డంపులను ఏర్పాటు చేసుకోవడం వాగులోనే రీసైక్లింగ్ ఇసుకను చేయడం మహిళలను కూలీలుగా ఏర్పాటు చేసుకొని అడ్డు వచ్చిన వారిని బెదిరింపులకు పాల్పడడం వంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. వార్తలను రాసే విలేకరు లను బెదిరించడం వంటి సంఘటనలు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అట్టి ప్రజాప్రతినిధులపై చర్యలు పూర్తిస్థాయిలో తీసుకోవాలని జిల్లా విలేకరులు కోరారు. అడ్డు అదుపు లేకుండా సాగే అక్రమ ఇసుక రవాణా పై విజిలెన్స్ దాడులు చేయాలని ప్రభుత్వానికి గండి కొట్టకుండా చూడాలని ప్రకృతి సంపదను నాశనం చేయకుండా కాపాడాలని పర్యావరణ వేత్తలు, విద్యావేత్తలు సమాజవేత్తలు మండలం ప్రజలు ముక్తకంఠంతో కోరుచున్నారు.

## సుందిల్లలో అంగరంగ వైభవంగా నరసింహస్వామి కళ్యాణోత్సవం

**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో గల సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా పారంభమయ్యాయి. విశ్వవసు నామ సంవత్సర పాల్గొన శుద్ధ త్రయోదశి నుండి చతుర్థి వరకు ఈ కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. ఉదయం స్వామి వారి మూల విలాటుకు పంచో పరిషత్,సహిత అభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవా చనము నవగ్రహ స్థాపన మంట పారాధన, ప్రధాన కలశ స్థాపన, ధ్వజారోహణము నిర్వహించారు. అనంతరం ఎదురు కోళ్ల ఉత్సవం పుష్కరాంశ సమూహూర్తమున శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణ మహోత్సవం వేద పండితులు రుద్రభట్ల జయంత్ శర్మ ఆధ్వర్యం లో వేద మంత్రాల మధ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణో త్సవానికి భారీ ఎత్తున బక్తులు హాజరై పూజలు నిర్వహించారు.ఆలయ ఈవో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్బంగా గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోడికొప్పుల సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ సదానందం,తోపాటు చింతల రాజిరెడ్డి, జనగామ హేమలత, రేకుంట్ల రవి,నరెడ్ల శ్రీనివాసరావు, మాటూరి సమ్మయ్యతో పాటు గోదావరిఖని తదితర ప్రాంతాల నుండి భక్తులు, రామగిరి సేవ సమితి మహిళా సభ్యులు సేవ కార్యక్రమాలతో పాటు కోలాటాలతో ఆకట్టుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## సర్పంచ్‌కు పూరి జగన్నాథ్ ఫోటో బహుకరణ

**రామగిరి జనంసాక్షి:**



రామగిరి మండలం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుకు ఆదివారం గ్రామానికి చెందిన కట్టే కొల్ల వాసు-సాత్విక లు పూరి జగన్నాథ్ ని చిత్రపటం బహుకరించారు. వీరు ఇరువురు ఒరిస్సా రాష్ట్రంలోని నైనీ ప్రాజెక్టు ప్రాంతంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి నుండి పూరి జగన్నాథ్ ని చిత్రపటం తో పాటు దేవుని ప్రసాదం తెచ్చి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సర్పంచ్ గా ఎన్నికైనందుకు శాలువాతో సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టెకొల్ల సాయి కిరణ్ పాల్గొన్నారు.

## ఆమె నేత్రాలు సజీవం

### భార్య మృతిలోనూ సమాజహితం



**గోదావరిఖని, జనంసాక్షి :**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన సీనియర్ జర్నలిస్టు జక్కం మారుతి సతీమణి ప్రేమలత (68) ఆదివారం తెల్లవారుజామున స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూశారు. భార్యను కోల్పోయిన తీవ్ర విషాదంలోనూ సమాజానికి మేలు చేయాలనే గొప్ప సంకల్పంతో మారుతి ఆదర్శ నిర్ణయం తీసుకున్నారు. మరణానంతరం తన భార్య నేత్రాలను దానం చేసి మరో ఇద్దరికి చూపు ప్రసాదించేలా ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో ప్రేమలత నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు దానం చేశారు. ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సేకరించిన కార్నియాలను హైదరాబాద్‌కు తరలించారు. మారుతి కుటుంబాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాధవ రావు, సీనియర్ జర్నలిస్టులు ఎల్లంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, మామిడి కుమారస్వామి, సాగర్, దబ్బెట శంకర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి తదితరులు అభినందించారు. నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా జీవితం కొనసాగుతుందనే సందేశాన్ని మారుతికుటుంబం సమాజానికి అందించిందని పలువురు పేర్కొన్నారు.

## ఇందుర్తి ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడుగా చెల్పూరి విష్ణమాచారి

### ప్రధాన కార్యదర్శిగా పోతరవేని కుమార్ యాదవ్



**చిగురుమామిడి మార్చి1 (జనంసాక్షి):** ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులకు ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరిం చేందుకు నిరంతరం కృషి చేస్తానని ట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన చెల్పూరు విష్ణుమాచారి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలము ఇందుర్తి గ్రామంలో ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షులుగా చెల్పూరి విష్ణమాచారి ఆదివారం ఎన్నికయ్యారు. గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్, ఉపసర్పంచ్ చింతపుల అనిల్,లక్ష్మీ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ సీనియర్ జర్నలిస్ట్,రెడ్డి సంఘం అధ్యక్షుడు గాదె రఘునాథ్ రెడ్డి,రైతు సంఘం అధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు నడిగొట్టు కిరణ్, అనిల్,సురేశ్,ఎలయ్య,గౌరవ అధ్యక్షులుగా అప్పల ముత్యం, తదితరులు అధ్యక్షుడుకి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పోతారవేణి కుమార్,ఉపాధ్యక్షులు అందె సారయ్య, సలహా దారులుగా కాంతల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లుగా కూన రాజు,బురికి సంతోష్,అప్పల సంపత్,చింతపుల కిరణ్,ముక్కెర అనిల్,పోతారవేణి శ్రీనివాస్,కూన రామస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్ర మంలో ట్రాక్టర్స్ యజమానులు మంద శ్రీనివాస్, పోచయ్య, అందె తిరుపతి,రాజు, శ్రీశైలం,అనిల్, అజయ్, మురళి,శ్రీకాంత్ ,విష్ణు, అవినాష్,ట్రాక్టర్ యజమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఫారెస్ట్ బిట్ ఆఫీసర్‌కు సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా సేవలు అందించి పదవి విరమణ పొందిన పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన పల్లె రమేష్ గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్, మాజీ ఎంపీపీ మల్యాల రామచందర్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, గడప కృష్ణ మూర్తి తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్, వార్డ్ మెంబెర్ పంజా సాయిరాం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రఫీక్, మల్యాల మహేష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కుక్క రవీందర్, చాట్ల గట్టయ్య, వెంగళి రాజయ్య, బంగారి గట్టయ్య,గోపు మహేందర్, చాట్ల రాయమల్లు, గోడిసేలా లింగ స్వామి, ఆకుల సత్యం అరెల్లి శ్రీనివాస్,గఫ్ఫార్, తదితరులు పాల్గొన్నారు.

## కేశవ నగర్ ప్రజల నీటి కష్టాలకు ముగింపు



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కేశవనగర్ వాసులు గత ఏడు సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో సతమతమవుతూ వచ్చారు. పైప్‌లైన్ లేకపోవడంతో ప్రతి రోజు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది. ఈ సమస్యను స్థానికులు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వార్డు సభ్యులు గొట్టే సరిత?సంపత్ సహకారంతో సమస్యను అధికారికంగా వివరించారు. ప్రజల విన్నపానికి స్పందించిన సర్పంచ్ తక్షణ చర్యలు చేపట్టి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయించారు. ఈ చర్యతో దాదాపు 50 కుటుంబాలకు తాగునీటి సరఫరా అందుబాటులోకి వచ్చింది. ఏళ్ల తరబడి ఎదురుచూసిన నీటి సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని సర్పంచ్ తెలిపారు. కేశవనగర్‌లో పైప్‌లైన్ ఏర్పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక అడుగుగా నిలిచింది.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు

### పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు



**ముత్తారం మార్చి 01(జనంసాక్షి)** రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచి నీటిని అందించాలనే ఉద్దేశం తో గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. దీనికోసం వేల కోట్లు రూపా యాలను వెచ్చించింది. ప్రజల కోసం ఇంత ఖర్చు చేసిన సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృధా గా మారు తుంది. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా ఈ ప్రభుత్వం పథకాలకు శ్రీకారం చుడుతుంటే క్షేత్ర స్థాయిలో మాత్రం వీటి ఫలితాలు ఆశాజనకంగా లేకుండా పోతున్నాయి. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిండి నీరు వృధాగా పోతున్న పట్టించుకునే వారు కరువైన ఘటన.... పెద్దపెల్లి ముత్తారం మండలం హరిపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ట్యాంక్ వద్ద చోటుచేసుకుంది.రెండు రోజుల క్రితం నుండి ట్యాంక్ నిండి పోతున్న అధికారులు సిబ్బంది అట్టించుకోవడం లేదు. రాబోయే రోజుల్లో గ్రామంలో ఎండల తీవ్రతలకు నీటికి ఇబ్బందులు ఎక్కువగా ఉండే అవకాలు కనిపిస్తున్నాయి.వాటర్ ట్యాంక్ వద్ద చర్యలు చేపట్టి వాటర్ ట్యాంక్ శిధిలవస్థకు చేరకుండా ఉండే విధంగా అధికారులు పర్యవేక్షిస్తూ గ్రామ ప్రజలకు పూర్తిస్థా యిలో నిరు అందించాలని అనుం టున్నారు.గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల తంటాలు పడు తున్న ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.మిషన్ భగీరథ అధికా రులకు,పాలకులకు గ్రామస్తులు తెలియజేసిన ప్రజలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో బావిలలో నీళ్ళు ఎండిపోయి నీటి కష్టాలు ఎదుర్కొనే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని అలాంటి తరుణంలో. ఎదుర్కొంటున్నమని,2 రోజుల ట్యాంక్ నుండి వృధాగా పోతున్న నీరు గ్రామంలో నీళ్లు అందక తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు.ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు నీటిని నిలువ చేసి ప్రజలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

# మాదిగ అమరవీరులకు నివాళి



**ముస్తాబాద్ మార్చి 01( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు కొమ్మెట రాజు ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట వీరులకు ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘ పోరాటం ద్వారా కొందరు అమరవీరుల త్యాగ ఫలితంగా నాడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పట్టు విడవని విక్రమార్కుల ఎన్నో ఉద్యమాలు చేయడం వలన ఎస్సీ వర్గీకరణ నేడు అమలు జరుగుతుంది వర్గీకరణ అమలు కోసం అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళి అర్పించారు మందకృష్ణ మాదిగ రిజర్వేషన్ పోరాటం 35 సంవత్సరాలు కొనసాగింది ఆయన పోరాటల వల్లనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి ఏబిసిడి వర్గీకరణ వలన మాదిగ జాతి కొంతమంది ఉద్యోగాలు పొందారు ప్రమోషన్లు వచ్చాయి విద్యలో ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. మందకృష్ణ మాదిగ పోరాటము చేయకపోతే మనం ఇంకా నలిగి పోవాల్సి పరిస్థితి ఉండేది దీని ప్రతి ఒక్కరు గమనించి మందకృష్ణ మాదిగ పోరాట బాటలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరి నాగరాజు ఎమ్మెస్ ఎఫ్ నాయకులు నల్లబాబు, ఎమ్మార్పీఎస్ ఉద్యమ సీనియర్ నాయకులు చుంచు మల్లన్న, శీలం వెంకటేష్, సాకలి రాజు, చుంచు విజయ్, చుంచు శ్రీనివాస్, జిల్లాల దేవయ్య, కొల్లూరు నోజ్ ,ఎడ్ల మైపాల్, సాకలి బాల నరసయ్య ,ఎడ్ల వెంకటయ్య, ముక్క నరసయ్య పాల్గొన్నారు

## మడిపల్లిలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్

- **ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చరిత్రలో ఒక మైలురాయి**
- **త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**
- **అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ వల్లే పేద వారి సొంతంటి కల నెరవేరుతుంది**
- **హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్**



**జమ్మికుంట, మార్చి 1 (జనం సాక్షి):**పేద వారి సొంతంటి కల కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని ,ఇప్పటికే మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లలు మంజూరు అయ్యాయని రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్లు కేటాయించి అర్హులైన అందరికి ఇల్లు కేటాయిస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో కొమ్ము స్వప్న-రమేష్ లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారున్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క ఇంటిని కూడా నిరుపేదలైన వారికి అందజేయలేదని,కనీసం కట్టిన ఇళ్లను కూడా పంచలేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్ల కేటాయింపుకు ముఖ్యమంత్రి ,మంత్రుల సహకారంతో మరిన్ని ఎక్కువ ఇల్లులు నియోజకవర్గానికి మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్,మార్కెట్ డైరెక్టర్ సదానందం,మాజీ ఎంపీపీ నేరేళ్ల రాజమల్లు గౌడ్,వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు ఎగ్గేటి కుమార్ స్వామి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాస్ట్రో స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీ

**కథలాపూర్, మార్చి 1(జనం సాక్షి )** కథలాపూర్ మండలంలోని మాస్ట్రో హైస్కూల్లో తొమ్మిదవ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడుకోలు సమావేశాన్ని చీరియో -2026 పేరిట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కథలాపూర్ స్థానిక ఎస్సై రవికిరణ్ హాజరైనారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ మాస్ట్రో స్కూల్ మన మండలంలోని కాకుండా జిల్లా స్థాయిలో మంచి పేరు రావాలని ఉద్దేశంతో విద్యార్థుల భవిష్యత్తుపై విద్యార్థులపై టీచర్స్ బృందం చాలా శ్రద్ధ వహిస్తుంది. ఎస్సై రవి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలని అనుగుణంగా చదివి ఉన్నత స్థాయిలో అధిరోహించాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ ప్రిన్సిపల్ ఆకుల రంజిత్, డైరెక్టర్ ఆకుల రాజేందర్, పాఠశాల కరెస్పాండెంట్ ఆకుల రాజేష్, ఆకుల సురేందర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



## మోత్కరావుపేటలో డీఎఫ్ఓ సందర్శన



**1 జగిత్యాల జిల్లా క్రైమ్ జనం సాక్షి** జగిత్యాల జిల్లాలోని భీమారం మండలం మోత్కరావుపేట గ్రామంలో పులి సంచార నేపథ్యంలో ఇటీవల 3 ఆవుల పై దాడి చేయడంతో జిల్లా డీఎఫ్ఓ రవి ప్రసాద్ నేరుగా జరిగిన సంఘటనలు పరిశీలన చేశారు. పులి పాద ముద్రలను గుర్తించారు. అటవీ ప్రాంతంలో గుడ్డేనుగులు, కొండ గొర్రెలు, మనుబోతులు, నెమలులు, రైస్ కుక్కలు, ఇతర వన్యప్రాణులు అడవిలో నివసిస్తున్నాయని ఆభాసాలుగా ఏర్పాటు చేసుకున్నాయని ఓ వృద్ధురాలు తెలిపారు. అనంతరం రైతులు గ్రామస్తులు పులి సంచార నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు పూర్తిస్థాయిలో నిగా ఉంచామని ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని డిఎఫ్ఓ రవి ప్రసాద్ తెలిపారు. దీనిలో పాల్గొన్న కోరుట్ల, కొడిమ్యాల మెట్పల్లి ఫారెస్ట్ అధికారులు మొయినుద్దీన్, పద్మారావు, సుబ్బారావు, మధు, సాయిరాం, రాజేశం, ఫిరోజ్, వాసిం, బేస్ క్యాంప్ సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు, గ్రామ సర్పంచ్ లచ్చన్న పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్‌టియు తెలంగాణ లక్ష్యం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 1 (జనం సాక్షి)**ఉపాధ్యాయులే నా ఆశ, నా శ్వాస పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుల గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం కామారెడ్డి లో పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర, జిల్లా బాద్యులతో సమావేశం అనంతరం విలేకరుల సమావేశం లో ప్రసంగించిన వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా పండితులకు, పిఈటిలకు, ఎస్జీటీలకు, స్కూల్ అసిస్టెంట్స్ కి పదోన్నతులు కల్పించడంలో పి ఆర్ టి యు తెలంగాణ కీలక పాత్ర పోషించిందని, రాబోయే రోజుల్లో కూడా ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయ సమస్యలు అన్ని పరిష్కరించడానికి ముందుంటామని హామీ ఇవ్వడం జరిగింది. సిపిఎస్ విధానం రద్దు పరిచి ఓ పి ఎస్ పునరుద్ధరించడం, 2003 డీఎస్సీ వారికి జీవో 57/4,57/5 అమలు పరచడం.ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధించడం ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు నిర్వహించడానికి కృషి చేయడం.కేజీబీవీ లో పనిచేస్తున్న పిజిసిఆర్టి లకు, సిఆర్టి లకు మరియు ఎస్ఎస్ఎ లో పని అందరికీ మినిమం టైం స్కేలు ఇప్పించడం మరియు హెల్త్ కార్డులు ఇప్పించడానికి కృషి చేయడం.మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న మరియు గురుకులాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించడం.ఎయిడెడ్ స్కూల్స్ ని ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయడం.కామారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం వారి హక్కుల సాధనలో కామారెడ్డి జిల్లా శాఖ క్రియాశీల పాత్ర పోషిస్తుందని, పదో తరగతి మూల్యాంకన కేంద్రం కామారెడ్డి జిల్లాకు కేటాయించడానికి పట్టు పట్టి సాధించారని జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు,ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం ను అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకునూరి మురళి సారథ్యంలోని విద్యా కమిషన్ ఉపాధ్యాయులకు వేతనాలు తగ్గించాలని చెప్పడం అవివేకమని, విద్యకు కేటాయించే నిధులు ఖర్చుగా చూడకూడదని పెట్టుబడిగా చూడాలి అని, ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ పొందే విద్యార్థులు దేశానికి ఉత్తమ పౌరులుగా, అధికారులుగా నాయకులుగా ఎదుగుతారు అది పెట్టుబడికి ఫలితం గా మారుతుంది అని చెప్పారు.ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్ రావు, జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం, గౌరవ అధ్యక్షులు ఓంప్రకాష్ , రాష్ట్ర, జిల్లా బాధ్యులు ఆనంద్, వెంకట్, మారుతి తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ హామీ..

### పీచుపల్లి గ్రామానికి 10 లక్షల నిధులు విడుదల

### పీచుపల్లి సర్పంచ్ కి ప్రొజెడింగ్ అందజేసిన బండి సంజయ్ కుమార్



**గన్నేరువరం, మార్చి 01 (జనంసాక్షి):**గన్నేరువరం మండలంలోని పీచుపల్లి గ్రామంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆదివారం పర్యటించారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పీచుపల్లి గ్రామాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నుకున్న గ్రామపంచాయతీకి 10 లక్షల నిధులు ప్రకటించగా ఆదివారం గ్రామ సర్పంచ్ సామ రాజిరెడ్డికి పదిలక్షల ప్రొజెడింగ్ కాపీని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందజేశారు. కార్యక్రమం ముందు గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ,బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో బండి సంజయ్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలికారు. శాలువలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, గన్నేరువరం బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్, గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, బిజెపి సీనియర్ నాయకులు శ్రీ మానసా దేవి ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి,డాక్టర్. పుల్లెల పవన్ కుమార్, జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యుడు మచ్చ బాలరాజు, పీచుపల్లి గ్రామ ఉప సర్పంచ్ హనుమసు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు అట్టికం వేంకటేశం, బోయిని మల్లేశం, హనుమసు మంజుల, పీచు శారద, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి,గన్నేరువరం గ్రామ వార్డు సభ్యుడు మచ్చ సాయి కృష్ణ, గ్రామస్తులు ఆలేటి వెంకటరెడ్డి,సామ రవీందర్ రెడ్డి,హనుమసు గోపాల్ రెడ్డి, పీచు సుధాకర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరుకల కుటుంబానికి న్యాయం చేయాలి



### రామాలయం పేరిట ఎరుకల కుటుంబాన్ని వెలి వేయడం అన్యాయం

**ముత్తారం మార్చి 01(జనంసాక్షి)**గ్రామంలో రామాలయం పేరుతో నిరుపేదలను ఇంటి గుడిసెల కూలగొట్టి వెళ్లగొట్టడం సరైన న్యాయం కాదని వ్యవసాయ,కార్మిక సంఘం మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ రాష్ట్ర కన్వీనర్ అంబాల శారద, రాష్ట్ర కమిటీ సభ్యురాలు లొకిని స్వరూప,మొగిలోజు శారద అన్నారు,పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన కేతిరి సారయ్య ఎల్లమ్మ కుటుంబాన్ని ప్రజాసంఘాల నాయకులు ఇంటి పరిసరాల ప్రాంతాలను పరిశీలించి కుటుంబ సభ్యులను ఆదివారం పరిమర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఎస్టి కులస్తులను ఇటీవలన కాలంలో కొంతమంది వ్యక్తులు గుడిసెలు వేసుకున్న స్థలంలో రామాలయం నిర్మిస్తామని ఆ స్థలం నుండి వెళ్లిపోవాలని బెదిరింపులకు గురి చేయడం సరైనది కాదని అన్నారు.గతంలో గ్రామ సర్పంచ్ ఉన్న వెంకట్రావు తన స్వంత భూమిలో పని చేయుటకు రావాలని ఊరి శివారులో ఉన్న తన భూమిలోని నాలుగు గుంటలను ఎస్టి నివాసం ఉండడానికి ఇవ్వడం జరిగింది అప్పటినుండి నిరుపేద ఎరుకల కుటుంబం గుడిసె ఏర్పాటు చేసుకొని పందులను కాచుకుంటూ జీవనోపాధిని పొందుతుండే వారని తెలిపారు.గత కొన్ని నెలల క్రితం గ్రామంలో రామాలయం పేరిట గుడి కడతామని కొందరు వ్యక్తులు ఎరుకల కుటుంబ సభ్యులను గుడి పక్కన ఉండవద్దనే ఉద్దేశంతోఎరుకల కుటుంబానికి చెందిన చిన్న జాతి వారు ఆ స్థలాన్ని విడిచి వెళ్లాలని ఇబ్బందులు పెట్టడం సమంజెశం కాదని అన్నారు.గతంలో ఇంట్లో ఎవరులేని సమయంలో దుండగులు గుడిసెను తగలబెట్టరని ఆ సమయంలో గుడిసెలో ఉన్న 30 పందులు సజీవజీవ దహనం అయ్యాయని ఇప్పటివరకు ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోలేదని వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయం లేదన్నారు కొందరు గ్రామ పెత్తందారులు కలిసి ఆ కుటుంబాన్ని గ్రామం నుండి వెలివేయాలనే ఉద్దేశంతో రాముని గుడి పేరిట గుడి పక్కకు ఎరుకల కుటుంబం నివాసం ఉండవద్దని చిన్న చూపుతో వివక్షపూరితంగా వీరి కుటుంబాన్ని ఎల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కావున సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఎరుకల కుటుంబాన్ని గ్రామం నుండి వెలివేయడానికి ప్రయత్నాలు చేస్తున్న గ్రామ పెత్తందారులపై తగు చర్యలు తీసుకొని వారికి దానం ఇచ్చిన స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఎస్సీ,ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య ఉన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటే మూడు రోజులుగా బోరుకు తాళం వేసిన సర్పంచ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమారం పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటే గత మూడు రోజులుగా గ్రామ సర్పంచ్ భర్త రమేష్ రెడ్డి బోరు మోటర్ కు తాళం వేశాడని గ్రామానికి చెందిన బుర్ర లక్ష్మి, చిట్టివేని నరసవ్వ ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమారం పేట్ గ్రామానికి చెందిన బుర్రలక్ష్మి, చిట్టివేని నరసవ్వ మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం కింద గత నాలుగు ఐదు నెలల క్రితం ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కావడం జరిగిందని, అప్పుడు పాల కవర్గం లేదని పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ ద్వారా ముగ్గు వేయడంతో ఇల్లు కట్టుకుంటున్నామని, రైతు వేదిక ముందు ఉన్నటువంటి బోరు నీళ్లతో ఇల్లు కట్టుకోమని చెప్పడంతో ఇల్లు కట్టుకుంటున్నామని, ఇప్పుడు గ్రామ సర్పంచ్ భర్త రమేష్ రెడ్డి 2 వేల రూపా యలు గ్రామపంచాయతీకి కడితేనే ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి నీళ్లు ఇస్తామని లేకపోతే ఇవ్వమని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ లేనప్పుడు పంచాయతీ కార్యదర్శి రైతు వేదిక ముందున్న మోటార్ ద్వారా వాటర్ తీసుకొని ఇల్లు కట్టుకోమని చెప్పారని అన్నారు. దీనిపైన గ్రామ సర్పంచ్ భర్త రమేష్ రెడ్డిని మీడియా వివరణ కోరితే దీనిపైన మేము ప్రెస్ కు ఇవ్వాల్సింది ఏం లేదని,మొన్న గ్రామసభలో మాట్లాడుకోవడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల కట్టుకునేవారు 2 వేల రూపాయలు గ్రామపంచాయతీకి కట్టాల్సిందే అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షునిగా కందుకూరి సాయికృష్ణ నియామకం



**కరీంనగర్ టౌన్ మార్చి-1 ( జనం సాక్షి )**కరీంనగర్ జిల్లా 36డివిజన్ కి చెందిన సాయి కృష్ణని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరి సాయికృష్ణ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గం పరిధిలోగల అన్ని మండలాలలో, గ్రామాల్లో వారం రోజుల్లో మండల కమిటీలు, గ్రామ కమిటీలు, అధ్యక్ష కార్యదర్శులను ఏర్పాటు చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల యొక్క హామీలు అమలు అయ్యేంతవరకు సుదీర్ఘ పోరాటం కొనసాగిస్తామని తెలపడం జరిగింది . ఈ సందర్భంగా నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ ,పడిగెల రవీందర్ రెడ్డి ,కనకం కుమారస్వామికి తెలంగాణ ఉద్యమకారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## 16వ డివిజన్ మల్కాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గం



**కరీంనగర్ టౌన్ మార్చి-1 ( జనం సాక్షి )**16వ డివిజన్ మల్కాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నరహరి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గునుకుల దేవేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కాంతాల జగన్ రెడ్డి ,కార్పొరేటర్, గౌరవ సలహాదారులుగా కాంతాల ఇంద్రసేనారెడ్డి ,మాజీ సర్పంచ్, ఉపాధ్యక్షులుగా గునుకుల దేవేందర్ రెడ్డి, కాంతల కిషన్ రెడ్డి, కోశాధికారిగా కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శులుగా కాంతల రమేష్ రెడ్డి, కాంతాల శ్రీకాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కాసర్ల జితేందర్ రెడ్డి, కాంతాల కిషన్ రెడ్డి, నరహరి రాజిరెడ్డి లను 2026-28 రెండు సంవత్సరాల గాను కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ప్రకటించారు

## జిల్లా వెటర్నరీ డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్ కి హాజరైన టీఎన్జీవో నాయకులు

**కరీంనగర్ టౌన్ మార్చి-1 ( జనం సాక్షి )**తెలంగాణ వెటర్నరీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత కరీంనగర్ జిల్లా వెటర్నరీ డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్ కి కరీంనగర్ ఉద్యోగ జేఏసీ చైర్మన్ టిన్జివో ప్రెసిడెంట్ దారం శ్రీనివాస్ రెడ్డి ,జేఏసీ కన్వీనర్ టీజీవో ప్రెసిడెంట్ మడిపల్లి కాళిచరణ్ , టిన్జివో సెక్రటరీ లక్ష్మన్ రావు పాల్గొనడం జరిగింది .వెటర్నరీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా .రఘుపతి రెడ్డి , జనరల్ సెక్రటరీ కమలాకర్ , కోశాధికారి విజయ్ భార్గవ,వైస్ ప్రెసిడెంట్ అజయ్, అశోక్ , జిల్లా వెటర్నరీ అధికారి కరీంనగర్ డా .లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ ని టీఎన్జీవో,టీజీవో అధ్యక్షులు కార్యదర్శులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో కరీంనగర్ కార్యదర్శి డా అరవింద్ రెడ్డి,కరీంనగర్ జగిత్యాల, సిరిసిల్ల,పెద్దపల్లి జిల్లాల వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ జిల్లాల వెటర్నరీ డాక్టర్స్ పాల్గొన్నారు.



## ఎడపల్లిలో నల్ల పోచమ్మ విగ్రహ పునః ప్రతిష్టాపన బోనాలు

### నాని యాదవ్ ఆధ్వర్యంలో రంగం



**ఎడపల్లి, మార్చి 1 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాదిలో పునః ప్రతిష్టించిన నల్ల పోచమ్మ బోనాలను ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆదేశాల మేరకు ప్రతి తర్ఫా ఒక మేక, ఒక కడల చొప్పున తీయడం జరిగింది. కడలు ఏర్పాటు చేసిన ఇంటి నుండి డప్పు వాయిద్యాలతో నల్ల పోచమ్మ ఆలయం వరకు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో కదిలి వచ్చారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నాని యాదవ్ చెప్పిన రంగం ప్రతీ ఒక్కరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, గ్రామ పెద్దలు పోల మల్కారెడ్డి, ఎల్లయ్య యాదవ్, జనగం మోహన్ రెడ్డి, న్యావనంది సుభాష్, కట్కం పెద్ద సాయిలు, బొబ్బిలి శ్రీనివాస్, రెడ్డి, కంజర్ రామకృష్ణ, కంజర్ వినాయక్ రాజు, మల్లెపూల శ్రీనివాస్, ప్యాట గంగాధర్, సిరిశెట్టి సంతోష్, చెర్ల శంకర్, శ్రీరామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కంజర్ రామకృష్ణ, ప్రతినిధులు కంజర్ వినాయక్ రాజు, కంజర్ చంద్రకాంత్, కంజర్ ఓం ప్రకాష్, బర్ధిపూర్ ప్రవీణ్, కొప్పుల కపిల్, కొప్పుల పోశెట్టి, తౌటి ప్రశాంత్, నాయుడు పవన్, కంజర్ సత్యనారాయణ, కంజర్ రవిశంకర్, భుజంగం సాయిలు, బర్ధిపూర్ నగేష్, కొప్పుల నాని, కొప్పుల గంగాధర్, ద్యాకం రవి, గడ్డం ఉమాకాంత్, కోరడ్ వార్ గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కవితను కలిసిన ఎమ్మెస్సీ ఫారం మాజీ ఎంపీటీసీ



**ఎడపల్లి, మార్చి 1 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మం డలం ఎంఎస్సి ఫారం మాజీ ఎంపీటీసీ ఉండి శ్రీసుధా నాగేందర్ రెడ్డి ఆదివారం జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. లిక్కర్ కేసులో జాగృతి అధ్యక్షురాలు కవితకు కోర్టు క్లీన్ చీట్ ఇవ్వడంపై ఆయన హర్షం వ్యక్తం చేయడంతో పాటు కవితను స్వయంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఉండి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర సర్కారు కుట్రతోనే కవితక్కను లిక్కర్ స్కాంలో ఇరికించడం జరిగిందని అయితే మొక్కవోని దీక్షతో కవితక్క కడిగిన ముత్యంలా కేసు నుండి క్లీన్ చీట్ గా బయటకు రావడం జరిగిందన్నారు. అవినీతికి దూరంగా ఉండే నాయకురాలిగా గుర్తింపు సాధించుకున్న కవితక్కను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆమె ఎదుగుదలను చూసి ఓరవలేక ఏదో ఒక వంకతో జైలు బాట పట్టించాలని అక్కసుతో లేనిపోని ఆరోపణలు చేసి లిక్కర్ స్కాంను అంటగట్టడం జరిగిందన్నారు. అయితే ఏ చిన్న తప్పు దొర్లకుండా కోర్టు లిక్కర్ స్కాం లో కవితక్కకు క్లీన్ చీట్ ఇవ్వడం ద్వారా ప్రభుత్వాలకు చెంపపెట్టు అని ఆయన స్పష్టం చేశారు. కవితక్క భవిష్యత్తులో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపడతారని అందుకు తమలాంటి కార్యకర్తలు ఆమె వెన్నంటే ఉంటారని ఉండి నాగేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఉమ్మడి మానాల బడితండాలో ఉచిత వైద్య శిబిరం



**రుద్రంగి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**రుద్రంగి మండలం బడితండ గ్రామంలో సర్పంచ్ మాలోత్ రాందాస్ ఆధ్వర్యంలో మాతృశ్రీ వేములవాడ, అశ్విని ఎల్లారెడ్డిపేట ఆసుపత్రులు సహకారంతో వైద్యాధికారులు ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలోత్ రాందాస్ మాట్లాడుతూ మాతృశ్రీ వేములవాడ,అశ్విని ఎల్లారెడ్డిపేట ఆసుపత్రుల వైద్యాధికారులు గ్రామస్తులకు ఆరోగ్యం పైన అవగాహన కల్పిస్తూ వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు మాతృశ్రీ వేములవాడ,అశ్విని ఎల్లారెడ్డిపేట ఆసుపత్రుల వైద్యాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మాలోత్ రాందాస్, జవహర్లాల్, ఉప సర్పంచ్ సరోజవినోద్, నాయకులు మధన్, రాజులతో పాటుడాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలి ఎల్లవేళల అందుబాటులో ఉంటాం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 1 (జనం సాక్షి)** ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యాక స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలనీ ప్రజలకు సేవ చేయడంలోనే సంతోషం ఉందని నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్ అన్నారు. నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి రమేష్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, నిజామాబాద్ కార్పొరేటర్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు, బాన్సువాడ, ఎల్లారెడ్డి కౌన్సిలర్లకు ఆదివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. సన్మాన సభలో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ ప్రజలకు పట్టణవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేయడంలో సంతోషం ఉందన్నారు. నిజామాబాద్ కామారెడ్డి పట్టణాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. సమాజ సేవ చేసే వారికి ఓటమి ఉండదన్నారు. రూపాయి ఖర్చు లేకుండా సేవ చేయడంతో మేయర్ పీఠం ముదిరాజ్ బిడ్డగా అవకాశం వచ్చిందని నిజామాబాద్ మేయర్ ఉమారాణి కరాటే రమేష్ అన్నారు. సేవ చేయడం ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అవకాశం ప్రజాప్రతినిధులుగా తమకు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అండతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేష్ గౌడ్ షబ్బీర్ అలీ సహకారంతో మేయర్ మున్సిపల్ చైర్మన్ పదవులు వచ్చయన్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. ముదిరాజులను బీసీ డీ నుండి ఏ గ్రూపు ఏ గ్రూపులోకి మార్చాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య గృహిణి అయిన తనకు కీలకమైన ముఖ్యమైన నిజామాబాద్ మేయర్ పదవి దొరకడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. స్వార్థం లేకుండా సేవలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్యులకు గృహిణులకు కీలక పదవులు దొరకడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనీ నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహిస్తానన్నారు. నిజామాబాద్ మేయర్ పేరు తన పేరు ఉమారాణి కావడం, ఇద్దరం నిజామాబాద్ కు కామారెడ్డికి ప్రథమ పౌరురాలు కావడం యాదృచ్ఛిక మన్నారు. పార్టీ తరపున మేయర్ చైర్ పర్సన్ పదవులు పొందడం సంతోషమని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి అన్నారు. కామారెడ్డి పట్టణాన్ని కులమతాలకతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. విద్యతో జాతి అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షులు మహేష్ గౌడ్ అడ్వైజర్ షబ్బీర్ ల సహకారంతో తమకు పదవులు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ముదిరాజులలో సంఘటితం, ఐక్యత కావాల్సిన అవసరం ఉందన్నారు. అత్యధిక ముదిరాజులు పేదలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్, నిజామాబాద్ కార్పొరేటర్ మటము పవన్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు పిట్ల వేణుగోపాల్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, కాళ్ల రాజమణి గణేష్, దాకి అరవింద్, సునుగురి భాను ప్రకాశ్, బాన్సువాడ కౌన్సిలర్ లింగమేశ్వర్, ఎల్లారెడ్డి కౌన్సిలర్ దుంపల మంజుల శంకర్ లకు కామారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మూడు ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, నీలకంఠం జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, బట్టు విట్టల్, పట్టణ అధ్యక్షులు కాళ్ల గంగారాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘ నాయకులు పిల్లి మల్లేష్, చింతల రమేష్, గోలివాడ శంకర్, గోలివాడ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రామ లక్ష్మణ ఆలయంలో చోరీ

### పట్టణ సీఐకు ఫిర్యాదు



**బోధన్, మార్చి 1 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని 14 వార్డ్ గంజ్ రైల్వే స్టేషన్ దగ్గర గల స్వయంభు రామలక్ష్మణ ఆలయంలో గత నెల 28 శనివారం నాడు అర్ధరాత్రి దాటాక ఆలయంలో గుర్తుతెలియని దుండగులు సీతమ్మ వారి వెండి పుస్తెలు మెట్టలు గుడిలో ఉన్న హుండి పగలగొట్టి డబ్బులు ఎత్తుకపోగా ఆదివారం బోధన్ పట్టణ సీఐ గారి దృష్టికి తీసుకొచ్చి బీజేపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆలయ కమిటీ మరియు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. దొంగలను వెంటనే పట్టుకొని వారి కి కఠినమైన శిక్షలు వేయాలని హిందూ దేవాలయాలపై దొంగతనాలు జరగకుండా చూడాలని రైల్వే స్టేషన్, స్వయంభు రామ లక్ష్మణ మందిర్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ సిబ్బంది ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కాలనీవాసులు శ్రీనివాస్, సాయి, శేకర్, రాజన్న రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కాంగ్రెస్ కార్యాలయంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణికి ఘన సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి1 (జనం సాక్షి)** కామారెడ్డి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ కార్యాలయం లో ఇటీవల నిజామాబాద్ పట్టణ మేయర్గా ఎన్నికైన ఉమా రాణి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, పండ్ల రాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు హాజరయ్యారు. పార్టీ నాయకులు ఉమారాణికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ,నిజామాబాద్ మేయర్గా ఉమారాణి విజయం మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని బాధ్యతలు స్వీకరించిన ఆమె, అభివృద్ధి మరియు పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పట్లణ ప్రజల్లో విశ్వాసం రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తే ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ,స్థానిక సంస్థల అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఉమారాణి గారి నాయకత్వంలో నిజామాబాద్ పట్టణం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సంకల్పించారు.

## ప్రమాదవషత్తు బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి

**కథలాపూర్, మర్చి 1(జనం సాక్షి )** కథలాపూర్ మండలము చింతకుంట గ్రామానికి చెందిన పోకతోట భూమయ్య తండ్రి గంగారాం, 65 సం, మున్నూరు కాపు తేదీ 28 ఫిబ్రవరి 2026 రోజున సాయంత్రం 06.30 గం.కు తన తోటలో పని ముగించుకుని తన హెచ్ఎఫ్ డీలక్స్ బండి పై తన ఇంటి వైపు నిర్లక్ష్యంగా బండి నడుపుతూ వస్తుండగా చింతకుంట శివారులో తనకు తానుగా బండిని అదుపు చేయలేక కింద పడిపోయాడు వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఆదివారం రోజు చికిత్స పొందుతూ చనిపోయినాడు. ఇట్టి విషయంపై అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలిపారు.



## సిఎం కప్ రాష్ట్ర స్థాయిల క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు సన్మానం

**మల్లాపూర్, మర్చి 01(జనంసాక్షి):**
సిఎం కప్ ఫుట్ బాల్ ఆటలో రాష్ట్ర స్థాయిలో పాల్గోన్న మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన బోదసు హారీష్, బోదసు రాము దండుగుల మమత,పల్లపు సిందుర కి చిట్టాపూర్ వడ్డె ఓబన్న కమిటి వారు సన్మానం చేయ్యడం జరిగింది.వారు ఇలాగే ముందుకు వెల్లాలి అని వారికి ఎప్పుడు తోడుగ వడ్డె ఓబన్న కమిటి ఉంటుంది అని తెలిపారు. ఇంతటి స్థాయికి వెల్లెల చేసిన వీరి పిఇటి వినోద్ సార్ ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యాక్రమంలో దండుగుల అంజిరాజ్,దండుగుల గంగారం, పల్లపు రాజనర్సయ్య,పల్లపు నరేష్,దండుగుల గంగధర్,మక్కల బుచ్చన్న,సూర ప్రవీణ్,బోదసు బీమయ్య,బోదసు అంజయ్య,అల్లేపు నర్సయ్య తదితిరుల పాల్గోన్నారు.

## 2వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి



**వేములవాడ (జనంసాక్షి):**
వేములవాడ మున్సిపాలిటీలో విలీనగ్రామమైన శాత్రాజుపల్లి 2వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి కి స్థానిక రజక సంఘం, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాననీ చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం, రజక సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఆమెకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.?ఈ సందర్భంగా ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన వార్డు ప్రజలకు అండగా నిలిచిన వివిధ సంఘాల సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విలీన గ్రామమైన శాత్రాజుపల్లిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా 2వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, సిసి రోడ్ల నిర్మాణం , మంచినీటి సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ?మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడమే తన ప్రథమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రజక, గౌడ సంఘాల ప్రతినిధులు, వార్డు ప్రముఖులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనకై ప్రాణాలర్పించిన జాతి నాయకులకు ఘన నివాళులు




**వేములవాడ,మార్చి 1 (జనంసాక్షి):**
వేములవాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి గ్రామంలో ఆదివారం రోజున మాదిగ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని గుండా థామస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన దండోరా ముద్దు బిడ్డలు వారి ఆశయమైన ఎస్సీ వర్గీకరణను సాధించుకొని ఫలితాలను జాతి పొందుతున్న ఈ సందర్భంలో మాదిగ అమరుల త్యాగాలను ఎలుగెత్తి చాటి చెప్పుదాం వారి జ్ఞాపకాలను మనసునిండా స్మరించుకుందాం అని థామస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ ల్యాగల వరప్రసాద్, పూదూరి పోచయ్య, పూదూరి దేవయ్య, మ్యకాల రత్నం, మ్యకల బాబు, పూదూరు జీవన్, గుండ మహేందర్, మల్యాల శంకర్, పి కాసిం , ఏం సంతోష్, ఎం, యాకోబు ,జి .అజయ్, పి రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పెల్లింగ్ బీలో సత్తాచాటిన సరస్వతి విద్యార్థి




**రామడుగు(జనంసాక్షి):**
విశ్వం ఎడ్యుటెక్ నిర్వహించిన స్పెల్లింగ్ బీ జోనల్ స్థాయి పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్ స్టూడెంట్ ఉప్పు అన్విత తృతీయ బహుమతి సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్, బోధన్ జిల్లాల జోనల్ స్థాయి పోటీలను ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ పోటీల్లో అన్విత రాపిడ్ రౌండ్ లో తృతీయ స్థానంలో నిలిచింది. నిర్వాహకులు మెమొంటో, మెడల్ తో అన్వితను సత్కరించారు. కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ నిర్వాహకులు, పేరెంట్ పాల్గొన్నారు.



## ముగిసిన బీ జోన్ లీగ్ పోటీలు

### నేడే సెమీస్ అండ్ ఫైనల్ పోటీలు

**రామగిరి జనంసాక్షి:**
మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న లీగ్ పోటీలు ముగిశాయి. ఆదివారం కొండగట్టు జేఎన్టీయూ కరీంనగర్ జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కాలేజ్ తో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో కొండగట్టు జేఎన్టీయూ జట్టు కరీంనగర్ జ్యోతిష్మతి జట్టుపై 144 పరుగుల భారీ స్కోర్ తో గెలిచింది. మొదట కొండగట్టు జేఎన్టీయూ జట్టు 226 పరుగులు చేయగా కరీంనగర్ జ్యోతిష్మతి జట్టు కేవలం 82 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్లో నాలుగు వికెట్ తీసిన అఖిల్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. కరీంనగర్ కు చెందిన చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ జట్టు రాకపోవడంతో కొండగట్టు జేఎన్టీయూ జ్యోతిష్మతి జట్లకు వాఖోవర్ దక్కింది. ఆడిన రెండు మ్యాచ్లో గెలిచిన కొండగట్టు జయంతి జట్టు సెమీ ఫైనల్ కు దూసుకెళ్లింది. సోమవారం సెమీఫైనల్స్ అండ్ ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయని మంథని జేఎన్టీయూ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి తెలిపారు.

## మచ్చుపేట ఉప సర్పంచ్ రాకేష్ కి ఘన సన్మానం..

**ముత్తారం మార్చి 01(జనంసాక్షి)**
పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఇటీవల జరిగిన స్థానిక పురపాలక, గ్రామపంచాయతీ ఎన్నికలలో గ్రామాలలో, పట్టణాలలో ప్రజలు ఆశీర్వదించి గెలుపొందిన ఆదివారం ఆర్యవైశ్య నాయకులను శాలువతో ఘనంగా సన్మానించారు.కఈ సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ గారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలో ప్రజలు మాపై ఉన్న నమ్మకంతో మమ్మల్ని గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకై నిరాతరం కృషి చేస్తూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ సహకారంతో మచ్చుపేట గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగెల నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆర్యవైశ్య ముద్దుబిడ్డగా ఎలక్షన్లో గెలుపొందిన వైశ్య సోదరులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా ఆర్యవైశ్య సంఘం పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ

### ❑7 గోల్డ్ , 6 సిల్వర్, 12 బ్రాంజ్ మెడల్స్

**కోనరావుపేట(జనంసాక్షి):**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా టైక్వాండో పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హల్ లో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో ఛాంపియన్షిప్ 2026 పోటీలకు కోనరావుపేట మండల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో 25 పథకాలు సాధించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి,కోచ్ శ్రీనివాస్ తెలిపారు. కయోరుగి (కొట్లాట)లో 3 బంగారు పతకాలు, ఇందులో శరణ్య, వైష్ణవి, రుచిత, విన్యాసాల్లో 6 సిల్వర్ పతకాలు హర్షిత్, రహత్ రాగశ్రీ, మహానవిత్, వర్షిత్, వైష్ణవి సాధించిగా, బ్రాంజ్ పతకాలు శ్రీవర్ధన్, రుత్విక్ పటేల్, మాన్య, మహాన్యాశ్రీ, రిషేంద్ర, నీతిషా, రిషివర్ణిక, శ్రీ శాన్వి, నిత్య, వన్షిక, రచన లు సాధించారు. కొయరిగి లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, ఋషి విద్యానికేతన్ కరస్పాండెంట్ స్వామి దాస్, తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి సంతోష్ కుమార్ అభినందించారు.

## మృతుల కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్

**కోనరావుపేట(జనంసాక్షి):**
ఇటీవల జరిగిన ఎగదండి బుజ్జవ్వ(నర్సవ్వ) మృతి చెందగా.. దంపతులిద్దరూ చనిపోవడంతో దిక్కుకోల్పోయిన వారికి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. సర్పంచ్ కుంటెల్లి నాగరాజు రూ.2వేలు, సర్పంచ్ ఉప్పుల దేవాలక్ష్మి రూ.2వేలు, వైస్ చైర్మన్ కాశావేణి మహేష్ రూ.10వేలు, ఎంపీటీసీ కాశావేణి మహేష్ రూ.10వేలు,మాసం సుమన్ రూ.10వేలు,గ్రామశాఖ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రూ.1000, 1వార్డుసభ్యులు వంగాల భూమేష్ ప్రణిత రూ.1000, కుంటెల్లి జమున పర్శరాములు (4వార్డు ) రూ.1000, మాసం బాబు(10వార్డు) రూ.1000, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాదాస్ అంజయ్య రూ.1000, కచ్చకాయల మహేష్ రూ.1000, మాసం డేవిడ్ రూ.1000, కాదాసు నర్సయ్య రూ.500,సుంకరి నాగరాజు రూ.500, పుట్ట నర్సయ్య (రాములు )50కేజీ రైస్,పల్లి ప్రశాంత్ (ఎలక్ట్రికల్ )రూ.500,ఉప్పుల పర్శరాములు (రాంరెడ్డి)రూ.500, ఎండీ అలీం రూ.1500, పుట్ట నర్సయ్య రూ.1000, బుర్ర రాజురూ.1000, దొబ్బల దావీదు (కార్తీక్)రూ.1000, కుడుకల నాగరాజు రూ.500,సుంకరి మల్లేశం రూ.500, అలవాల హరీష్ రూ.500, నేరెల్ల సతీష్ రూ.500, సింగం నరేందర్ రూ.500, రూ.కొరవేణి రవి రూ.1000, మాసం రంజిత్ రూ.1000,మెండె రాజు రూ.1000 అందజేశారు. ఆపదలో ఆదుకున్నందుకు వారి కృతజ్ఞతలు తెలిపారు.

